క్లుప్తంగా

ఘనంగా బ్రహ్మోత్సవాలు



స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

తల్లాడ: స్థానిక హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి సుప్రబాత సేవ, నిత్యహోమం, బలిహరణం, చిన్న స్వామికి కల్ప వృక్ష వాహనోత్సవం, ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు దివి సీతారామాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కోలాటం కర్రలు వితరణ



మహిళలకు కోలాట కర్రలు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

తల్లాడ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం తల్లాడ, నారాయణపురం గ్రామాల్లో కోలాటం ఆడే మహిళలకు కోలాటం కర్రలను వితరణగా అందజేశారు. ఏడు సెంటర్లలో బతుకమ్మ ఆడుతున్న 600 మంది మహిళకు కోలాటం కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, వేమిరెడ్డి నారాయణరెడ్డి, శీలం వెంకటరెడ్డి, నాగిరెడ్డి, వీరమోహన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, సుదా నాయుడు, కోడూరి రాము, చిన్న కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అన్నారుగూడెం వాసికి ఉపాధ్యాయ పోస్టు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పూర్ణకంటి రామారావుకు ఎస్జీటీలో 152వ ర్యాంక్ రావడంతో ఉపాధ్యాయ పోస్టు సాధించాడు. 68.33 నిష్పత్తితో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా రామారావును ఆర్‌సీఎం చర్చిలో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ లూర్దుమాతా విచారణ సహాయ గురువులు ఫాదర్ ప్రాన్సిస్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రాత్మకం



అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

ముదిగొండ: తెలంగాణ సాయుధ పోరాటం ఓ చరిత్రాత్మకమని కేరళ ఎస్జీఓ రాష్ట్ర నాయకుడు జితేష్ పేర్కొన్నారు. ఆదివారం ముదిగొండ, గోకినేపల్లిలో ఆయన పర్యటించి భూపోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండారుపల్లి రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు శ్రీనివాసరావు, ప్రసాద్, రాజు, సతీష్, పద్మ, వెంకన్న, భద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రాయల నారాయణరావుకు నివాళులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం వ్యాపారి రాయల నారాయణరావు ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాలాది రామకృష్ణ, దార్నా రాజశేఖర్, ఊరుకొండ వెంకటేశ్వరరావు, ఊరుకొండ శ్రీను, ఐలూరి మోహన్‌రెడ్డి, రాయల జగదీష్ తదితరులు నివాళులర్పించారు.

ఏన్కూరులో వర్షం



ఏన్కూరు: మండలంలో ఆదివారం సాయంత్ర భారీ వర్షం కురిసింది. ఉరుముల, మెరుపుల, పిడుగుల శబ్దాలతో వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా నుంచ విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగు రోజుల నుండి ఎండలు మండిపోతున్నాయి. వర్షం కురియడంతో ప్రజలు సేదతీరారు.

లాభాల పూదోట



ముష్టికుంట్లలో సాగుచేసిన బంతితోట



- రైతులకు సిరులు కురిపిస్తున్న పూలసాగు
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం
- పండుగలకు భలే డిమాండ్
- ఉపాధి పొందుతున్న వ్యాపారులు

బోనకల్: పెరిగిన ఖర్చులు, తగ్గిన లాభాలతో అన్నదాతలు వాణిజ్య పంటలకు స్వస్తి చెప్పి, ఉద్యానవన పంటలపై మొగ్గుచూపుతున్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో సూమారు వంద ఎకరాల్లో రైతులు బంతి, కనకాంబరాలు, గులాబీలు, మల్లె, చామంతి పూల సాగుతో అధిక లాభాలు గడిస్తున్నారు. తక్కువ పెట్టుబడి, రోజువారీ ఆదాయం వస్తుండటంతో రైతులు ప్రతీ ఏటా పూల సాగును పెంచుతున్నారు. ఎకరం బంతి సాగు చేయడానికి రైతుకు రూ 50 వేల వరకు ఖర్చు వస్తుంది. ప్రస్తుతం పండుగల సీజన్ కావడంతో పూలు వచ్చే విధంగా పూలసాగు చేశారు. బతుకమ్మ, దసరా, అయ్యప్పస్వాముల సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని రైతులు పూలసాగుపై దృష్టి పెట్టారు. ఎకరం బంతి తోట సాగుచేస్తే వాతావరణం అనుకూలిస్తే రూ.3లక్షల వరకు లాభాలు వస్తాయని రైతులు తెలిపారు. వీటితోపాటు కనకాంబరాలు, ఛామంతి సాగు లాభసాటిగా ఉందని రైతులు తెలిపారు. ఒక ఏడాదిలో మూడు పర్యాయాలు పూల సాగు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. బంతి పూలు కిలో రూ.40 నుండి 60 వరకు ధర పలుకుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

లాభసాటిగా ఉంటోంది..



5సంవత్సరాలుగా పూల సాగు చేస్తున్నాను. ఖర్చుతక్కువతో లాభసాటిగా ఉంది. ఈ ఏడాది 2ఎకరాల్లో బంతి సాగు చేశాం. సీజన్ ప్రారంభం నాటి నుంచి పూలు, ఖమ్మం, విజయవాడ ప్రాంతాలకు తరలిస్తాము. మార్కెట్‌లో పూలకు మంచి డిమాండ్ ఉంది.

– బొడ్డుపల్లి నరసింహారావు, రైతు, ముష్టికుంట్ల

వాణిజ్య పంటలకు స్వస్తి చెప్పాం..



వాణిజ్య పంటలకు గత ఐదేళ్లగా స్వస్తి చెప్పాం. ఈ సారి బంతి, కనకాంబరాల సాగు చేశాను. ప్రతీ ఏటా లాభాలు వస్తున్నాయి. ప్రస్తుతం బతుకమ్మ సీజన్‌లో కిలో బంతిపూల ధర వంద రూపాయల వరకు వస్తుంది.

– బి.పురుషోత్తమరావు, రైతు, ముష్టికుంట్ల

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతకాని: మండలంలోని పాతర్లపాడు, సీతంపేట గ్రామాల్లోని లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పాతర్లపాడు గ్రామానికి చెందిన కొలిపాక సుక్కమ్మ, వేముల సావిత్రి, బత్తుల వెంకట్రావమ్మ, ఎరువ రామకోటమ్మ, నన్నెబోయిన సత్యం, ఉపేంద్రయ్య, వెంకటనర్సమ్మ, సీతంపేట గ్రామానికి చెందిన కాటమనేని పుల్లయ్యలకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ. 3.21 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు భట్టివిక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాండ్ర పిచ్చయ్య, బొర్రా ప్రసాద్‌రావు, మద్దినేని నాగేశ్వరరావు, కొత్తపల్లి బస్వయ్య, నారపోగు కొండలరావు, యాకోబు, ఆవుల బాబు, నారపోగు అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ జాబితా సవరించాలి



మాట్లాడుతున్న ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ నాయకులు

కారేపల్లి: తప్పులతడకతో డీఎస్సీ 2008 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ అభ్యర్థుల జాబితా సవరించి మరో లిస్టును ప్రకటించాలని ఆదివాసీ హక్కులపోరాట సమితి, తుడుందెబ్బ నాయకులు రాంప్రసాద్, ఈసం భాస్కర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డ్యూయల్ పోస్టులో ఎంపిక కాబడి అభ్యర్థుల పేర్లను జీఓ నంబర్ 161 నిబంధన 15 ప్రకారం తొలగించకపోవటం వలన ఆదివాసీ గిరిజన అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని, తొలగించకపోవటం వలనే లిస్టులో పేరు రాలేదని వాపోయారు. ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా గిరిజన అభ్యర్థుల లిస్టు తయారీలో తప్పిదం జరిగిందని, ఖమ్మం జిల్లా సైట్‌లో ఉంచిన 215 మంది అభ్యర్థులతో ప్రకటించిన లిస్టు తప్పులతడకతో ఉందని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో నాయకులు చీమల శ్రీను, సీతారాములు, తాటి రామారావు, ముక్తి శ్రీను, కుంజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: వినికిడి లోపంతో ఉన్న పేద పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేయించేందుకు లయన్స్‌క్లబ్ ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే మాట్లా రాగమయి అన్నారు. ఆదివారం సత్తుపల్లిలోని కేపీఆర్‌స్కూల్‌లో.. మూగ, చెవిటి పిల్లలకు నిర్వహించే వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. శిబిరంలో హైదరాబాద్ కిమ్స్ వైద్యులు జనార్దన్‌రావు, రవిభూషణ్, శివప్రసాద్, రవి, దివేష్, ఆషాలు వైద్య పరీక్షలు నిర్వహించి.. 44 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. సుమారు రూ.10లక్షల విలువైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ఏడీఐపీ పథకం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులకు అల్పాహారం, భోజన సదుపాయాలను కల్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నిర్వాహకులు దారా కృష్ణారావు, పెనుగొండ రమేష్, చల్లగుళ్ల అప్పారావు, ఉమామహేశ్వరరెడ్డి, రవి, సోమిరెడ్డి, కృష్ణయ్య, లింగారెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రమేష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మధు, శ్రీనివాసరెడ్డి, రమణ, మురళీ పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అందించాలి



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోనకల్: ప్రభుత్వాలు ఉచితాలు, ఆకర్షణ పథకాలకు ప్రాధాన్యత తగ్గించి నాణ్యమైన విద్య, వైద్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ప్రముఖ విద్యావేత్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియట్ బోర్డు మాజీ జాయింట్ సెక్రటరీ కర్నాటి రామ్‌మోహన్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రాన్ని బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంలో తూము ప్రకాశ్‌రావు జ్ఞాపకార్థం ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. బీపీ, షుగర్, కంటి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళికి, సూక్ష్మక్రిములకు మధ్య పోరాటం అనాదిగా జరుగుతుందని అది కేవలం మన దేశానికే పరిమితం కాదని, ప్రపంచానికి సంబంధించిన విషయంగా అభివర్ణించారు. అమెరికాలో ట్రిబుల్ వైరస్, కేరళలో మంకీపాక్స్ వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు టి.పవన్‌కుమార్, సాయికుమార్, ట్రస్ట్ సభ్యులు ఆనంద్‌రావు, ఆకెన పవన్, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్లూరు: కల్లూరు పట్టణం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన విద్యార్థులు ఎంబీబీఎస్‌లో ఇటీవల సీట్లు సాధించడంతో స్థానిక కృపా సత్య సువార్త ప్రార్థనా మందిరంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవిలు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే యాకూబ్ అలీ, కాంతారావు, శ్రీను, కిషోర్‌దత్, అయూబ్, రాము, గురవయ్య, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, బాబూరావు, ఉపేందర్ గౌడ్, తిరుపతిరావు, చర్చి పాస్టర్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

పెనుబల్లి: మండలంలోని లంకపల్లి నుంచి పల్లెవాడ వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటుతూ నడిచి వెళ్తున్న వ్యక్తిని ట్యాంకర్ లారీ ఢీ కొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వేంసూరు మండలం లింగపాలెం గ్రామానికి చెందిన అడపా నవీన్‌కుమార్ ఆదివారం లంకపల్లికి వచ్చి తిరుగు ప్రయాణంలో లంకపల్లి, పల్లెవాడ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా.. సత్తుపల్లి వైపు నుంచి ఖమ్మం వస్తున్న ట్యాంకర్ లారీ నవీన్ కుమార్‌ను ఢీ కొట్టగా.. కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను ప్రాథమిక చికిత్స కోసం సత్తుపల్లి తరలించి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బాధితుడి తండ్రి గోపాలరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అలనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అలనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పాఠశాలకు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలనాటి ఉపాధ్యాయులు రంగాచార్యులు, దయాకర్, రాములమ్మ, కృష్ణవేణి, శ్రీనివాసరావు, ప్రమీల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి రూ.27వేలు ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సత్తుపల్లి మెట్రో స్టూడియో అధినేత పసల రాము ఇటీవల మృతి చెందటంతో ఆయన కుటుంబానికి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆదివారం రూ.27,500లు ఆర్థిక సాయం అందించారు. ఇందులో జిల్లా అసోసియేషన్ నుంచి రూ.10వేలు, సత్తుపల్లి అసోసియేషన్ నుంచి రూ.17,500లను రాము కుమార్తె కావ్యకు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, జిల్లా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, హరేంద్రనాథ్, సుమాంజలి రాము, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, తిరుమలరావు, సత్యం, కృష్ణ, రామకృష్ణ, రమేష్, మురళీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.32 వేలు..

కల్లూరు: కల్లూరు అంబేడ్కర్ నగర్‌లో ఇటీవల ఉబ్బన జానయ్య గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై దగ్ధం కాగా సర్వస్వం కోల్పోయాడు. దీంతో స్పందించిన అంబేడ్కర్ ఫౌండేషన్ సభ్యులు తమ వంతుగా విరాళాలు వేసుకుని బాధిత జానయ్య కుటుంబానికి రూ.32 వేలు సాయం అందించారు.

బాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పాదిల రోహిత్‌కు గుండెకు రంధ్రం ఉండడంతో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న బాగం ఫౌండేషన్ నిర్వాహకుడు భాగం రాకేష్ చిన్నారికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు.

రైతు మృతిపై విచారణ

చింతకాని: మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతు గూని ప్రసాద్ విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. మృతిపై విద్యుత్ అధికారులు, నిఘా వర్గాలు ఆదివారం ఆరా తీసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రసాద్ మృతదేహాన్ని మధిర ఆస్పత్రిలో మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష అనంతరం గ్రామానికి తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. రైతు మృతి చెందిన ప్రాంతాన్ని విద్యుత్ శాఖ పెద్దగోపతి పరిధి ఏడీఈ తిలక్, ఏఈ వెంకన్న పరిశీలించారు. విద్యుత్ తీగెలపై చెట్టు కొమ్మలు విరిగి పడటం వలన తీగెలు తెగి వరి పొలంలో పడినట్లు వారు గుర్తించారు.

కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కొణిజర్ల: కమ్యూనిస్టులు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం అన్నారు. ఆదివారం తనికెళ్లలో చల్లా నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో.. సీనియర్ సీపీఎం నాయకుడు యాసా వెంకయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరీ మృతికి నివాళులు అర్పించారు. అనంతరం వీరభద్రం మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఎన్నికల మందు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. రాజకీయజోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కొప్పుల కృష్ణయ్య, తాళ్లపల్లి కృష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, షేక్ రంజాన్, గూడె కృష్ణయ్య, చింతనిప్పు సూరయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, యాసా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

మండల వ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు ఆదివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా, అన్నపూర్ణాదేవిగా, గాయత్రీ దేవి అవతారంలో, శాకాంబరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, అమ్మవారి మాలధారులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి విశిష్టతను భక్తులకు వివరించారు. - సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరు: పూజలు చేస్తున్న మాలధారులు



మధిర: సుందరయ్య నగర్‌లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



వైరారూరల్: పూజలు చేస్తున్న భక్తులు



చింతకాని: మత్కేపల్లి గ్రామంలో..



పెనుబల్లి: కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



సత్తుపల్లిరూరల్: బుగ్గపాడు అమ్మవారి ఆలయంలో



తల్లాడలో..



కల్లూరు ఎన్నెస్పీ క్రాస్‌రోడ్‌లో..